## క్లుప్తంగా

### మర్యాదపూర్వకంగా..



ఎమ్మెల్యేని సత్కరిస్తున్న ఆర్పీఎఫ్ డీఎస్పీ

గూడూరు: సౌత్ సెంట్రల్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ డీఎస్పీ ఎంఎస్ రాజు మంగళవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సొసైటీకాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ని డీఎస్పీ కలిసి, శాలువ కప్పి, సత్కరించారు. ఆయన వెంట ఆర్పీఎఫ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### కళత్తూరుకు వాకాటి పరామర్శ



శేఖర్‌రెడ్డిని పరామర్శిస్తున్న వాకాటి నారాయణరెడ్డి

సూళ్లూరుపేట: ఏపీ నాటక రంగ కళాపరిషత్ డైరెక్టర్ కళత్తూరు శేఖర్‌రెడ్డిని బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి మంగళవారం పరామర్శించారు. చెంగాళమ్మ పరమేశ్వరి బ్రహ్మోత్సవాల్లో శేఖర్‌రెడ్డి కాలికి గాయం కావడంతో ఆయన గత నెల రోజులుగా విశ్రాంతి తీసుకుంటున్నారు. వాకాటి నారాయణరెడ్డి ఈ విషయం తెలుసుకుని శేఖర్‌రెడ్డి ఇంటికెళ్లి పరామర్శించారు.

### నేడు గడపగడపకు మన ప్రభుత్వం

సైదాపురం: మండలంలోని రామసాగరం పంచాయతీలో బుధవారం మధ్యాహ్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జేసీఎస్ కన్వీనర్ ఎం రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

### సీలింగ్ ఫ్యాన్‌ల వితరణ

చిల్లకూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం దాతల సహకారంతో పది ఫ్యాన్లను వితరణ చేసినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మీరా సాహెబ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చిల్లకూరులోని గురుకుల పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా నెల్లూరులోని విక్రమసింహపురి యూనివర్సిటీలో పని చేసే డాక్టర్ అల్లం ఉదయశంకర్, వాసవి దంపతుల సహకారంతో పది సీలింగ్ ఫ్యాన్లను అందించినట్లు తెలిపారు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ రవి కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### నోటు పుస్తకాల పంపిణీ

చిల్లకూరు: మండలంలోని కడివేడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వాసిలి రాజేశ్వరమ్మ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో మంగళవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ స్వరూప్, రొటేరియన్లు ధశరదరామారావు, మునిగిరీష్, శ్రావణ్, ఎం శ్యామ్ యాదవ్, పీవీ కృష్ణయ్య, ప్రభాకరరెడ్డి, హెచ్ఎం సురేష్, ముని భాస్కర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

### డెంగీని నిర్మూలిద్దాం



ర్యాలీ చేస్తున్న వైద్యసిబ్బంది

రాపూరు:డెంగీ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వేపినాపి పీహెచ్‌సీ వైద్యులు ప్రమీల రాజకుమారి అన్నారు. రాపూరు మండలం వేపినాపిలో మంగళశారం డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. జ్వరమే కదా అని, నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పర్యవేక్షిస్తూ డెంగీ లక్షణాలు ఉంటే వైద్యలకు సమాచారం అందించాలని కోరారు. వైద్యులు సుదర్శనమ్మ పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల ఆందోళన

దొరవారిసత్రం:తమకు కొన్ని నెలలుగా ఉపాధి సిబ్బంది పనులు కల్పించడంలేదంటూ కొత్తపల్లి ఎస్సీ కాలనీకి చెందిన వందలాది మంది ఉపాధి కూలీలు మంగళవారం సచివాలయం వద్ద ఆందోళనకు దిగి, సచివాలయానికి తాళం వేశారు. స్థానికంగా ఉన్న షాడో ఎఫ్ఏ, మేట్ కలిసి కూలీల నగదు భారీ మొత్తంలో స్వాహా చేస్తున్నారనే విషయం మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదన్నారు. కొత్తపల్లి ఎఫ్ఏ నెల్లూరు ఉంటుందని, ఆమె తండ్రే స్థానికంగా ఉంటూ షాడో ఎఫ్ఏగా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఈయన గతంలో స్థానికంగా ఎఫ్ఏగా విధులు నిర్వస్తున్న సమయంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో అధికారలు విచారణ జరిపి, అతడిని తొలగించారన్నారు. అయినా ఆయన చక్రం తిప్పి మళ్లీ తన కుమార్తెకే ఎఫ్ఏ పదవీ వచ్చేలా చేసుకున్నాడని చెప్పారు. దీంతో అతడలి అవినీతి అడ్డు అదుపులేకుండా పోయిందన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ సింగయ్యను వివరణ కోరగా కొత్తపల్లి ఎస్సీ కాలనీ వాసులందరికీ పనులు కల్పిస్తామన్నారు. అలాగే ఉపాధి సిబ్బంది అవినీతిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే ఈ సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు.

# సమస్యల పరిష్కార వేదిక సురక్ష



గూడూరు: లబ్ధిదారుకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: ప్రజా సమస్యలకు పరిష్కార వేదిక జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని బొగ్గులదిబ్బ సచివాలయంలో ఆయన మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ నాయకుడు బత్తిని విజయ్‌కుమార్‌తో కలసి సర్టిఫికెట్లను అందజేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ రాఘవరెడ్డి, అజీజ్, అల్తాఫ్, శ్రీనివాసులు, భవానీ పాల్గొన్నారు.

**ఎంతో ఉపయోగకరం**

చిల్లకూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని ఉడతావారిపాళెం, బల్లవోలులో జగనన్న సురక్ష కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ నిర్మలాదేవి, జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్ రమేష్ రెడ్డి, వీ మనోజ్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ చెంగయ్య, సర్పంచ్‌లు పీ వజ్రమ్మ, డీ మంజులమ్మ, నాయకులు డీ కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

**చిట్టమూరులో..**

వాకాడు(చిట్టమూరు): జగనన్న సురక్ష పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఆయన చిట్టమూరు మండలం గునపాడు సచివాలయం ఆవరణలో జగనన్న సురక్ష పథకంపై సమావేశం నిర్వహించారు.

**సుపరిపాలనకు నిదర్శనం**

పెళ్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అందిస్తున్న సేవలు సీఎం జగన్ సుపరిపాలనకు నిదర్శనమని ఎంపీపీ శేఖర్‌రెడ్డి అన్నారు. కానూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ రామయ్య, ఎంపీడీఓ సురేష్‌బాబు, కార్యదర్శి శ్రీహరి, నాయకులు ఆనంద్, అశోక్, రఘునాయుడు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేడు చిలమానుచేనులో..**

ఓజిలి: మండలంలోని చిలమానుచేను సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రజనీకాంత్ తెలిపారు.

**419 సర్టిఫికెట్ల పంపిణీ**

దొరవారిసత్రం: మండలంలోని వేణుంబాకంలో జరిగిన కార్యక్రమంలో 419 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అధికారులు అందజేశారు. ఎంపీడీఓ సింగయ్య, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు మధురెడ్డి, సుబ్రమణ్యం, ఎంపీటీసీ సభ్యుడు మస్తాన్ పాల్గొన్నారు.

**అర్హులందరికీ పథకాల పంపిణీనే లక్ష్యం**

దక్కిలి: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపీపీ గోను రాజశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. మండలంలోని వెంబులూరు, వడ్ల మోపూరులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ టీ ప్రసన్న కుమారి, తహసీల్దార్ రమేష్‌బాబు, నాయకులు ఎస్ ప్రకాశంనాయుడు, వేణు నాయుడు, సర్పంచ్ జీ చాముండేశ్వరి పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కారం**

సైదాపురం: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తోందని నెల్లూరు జెడ్పీ సీఈఓ చిరంజీవి తెలిపారు. మండలంలోని చాగణం, చీకవోలు గ్రామాల్లో జగనన్న సురక్ష పథకం కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకుడు డీ శంకర్‌రాజు, జెడ్పీటీసీ సభ్యుడు సీ పోలయ్య, వైస్ ఎంపీపీ కే ఈశ్వరమ్మ, సర్పంచ్‌లు పెంచలయ్య, వెంకటయ్య, నాయకులు చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరికీ మేలు**

రాపూరు: జనన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ మేలు చేకూరుతుందని జేసీఎస్ కన్వీనర్ డీ నారాయణ రెడ్డి అన్నారు. శానాయిపాళెంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ప్రసన్న, సర్పంచ్ విష్ణుప్రియ పాల్గొన్నారు.

**సహకరించండి**

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీ, మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు చేస్తున్న సర్వేకి ప్రజలకు సహకరించాలని కమిషనర్ శ్రీనివాసరావు కోరారు. బుధవారం రాజగోపాలపురం, ఎంఆర్ నగర్ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు.

**అప్పటికప్పుడే సమస్యల పరిష్కారం**

వెంకటగిరి: సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేశారని నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, కౌన్సిలర్ ఏ శంకరయ్య తెలిపారు. 14,15 వార్డుల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, కమిషనర్ రామయ్య పాల్గొన్నారు.

**అండగుండాల, బీవీపాళెం సచివాలయాల్లో..**

తడ: మండలంలోని అండగుండాల, బీవీపాళెం సచివాలయాల్లో కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఆమోసుబాబు, ఎంపీపీ కే రఘురెడ్డి, సర్పంచ్ నీలి సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు మాధురి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్ర, దేవేందర్‌ప్రసాద్, సుధాకర్, బాలకృష్ణారెడ్డి, దేవరాజు, తహసీల్దార్ కటారి జయజయరావు, సర్పంచ్ గీత, వైస్ ఎంపీపీ రమేష్ పాల్గొన్నారు.

**పథకాలు వందశాతం అమలే లక్ష్యం**

వెంకటగిరిరూరల్: పథకాలు వందశాతం అమలు చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వెంకటగిరి ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి అన్నారు. మండలంలోని జంగాలపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ విజయలక్ష్మి, టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక అధికారి నందకుమార్, తహసీల్దార్ పద్మావతి, ఎస్ఐ నరసింహారావు, సర్పంచ్ ప్రమీల, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం**

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బాలాయపల్లి మండలంలోని హస్తకావేరి, కాట్రగుంట పంచాయతీల్లో జగనన్న సర్షక కార్యక్రమం నిర్వహించారు. హస్తకావేరి పంచాయతీలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ రవీంద్రబాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, నాయకులు మహేష్‌నాయుడు, గోపిరెడ్డి, మమత పాల్గొన్నారు.

**కూచివాడలో..**

నాయుడుపేట: మండలంలోని కూచివాడలో ఎంపీపీ కురగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో జిరగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జేసీఎస్ రూరల్ మండల కన్వీనర్ ఓ కిషోర్ యాదవ్, తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ శివప్రసాద్, వీ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కురగొండ ధనలక్ష్మి



వెంకటగిరి రూరల్(బాలయపల్లి): సర్టిఫికెట్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి



పెళ్లకూరు: మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



దక్కిలిలో.. ఎంపీపీ రాజశేఖర్



సైదాపురం: ధ్రువపత్రం ఇస్తున్న నెల్లూరు జెడ్పీ సీఈఓ



వెంకటగిరిలో.. దొంతుశారద, శంకరయ్య తదితరులు



వెంకటగిరి రూరల్: జంగాలపల్లిలో.. ఎంపీపీ తనుజారెడ్డి

# సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



సంచారజాతుల ఆత్మీయ సమావేశం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆ సంఘం నేతలు

వెంకటగిరి: సంచారజాతులను బీసీ- బీ కేటగిరీలో చేర్చి తమను ఆదుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని సంచారజాతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బి శివ తెలిపారు. ఈ నెల 18వ తేదీన నెల్లూరు అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్న సంచారజాతుల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమకు గుర్తింపు లేకుండా కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే పరగణించాయని, తమ జాతుల పిల్లలు చదువుల కోసం కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వని పరిస్థితిని కల్పించాయని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ కష్టాలను చూసి బీసీ- బీ కేటగిరీలో చేర్చేలా ఈ ఏడాది ఏప్రిల్ 20వ తేదీన జీఓ విడుదల చేయించారని తెలిపారు.

# వైభవంగా త్రిశూలం ఊరేగింపు



విశేషాలంకరణలో పోలేరమ్మ

నాయుడుపేటటౌన్: పట్టణంలోని లోతువానిగుంట కాలనీలో ఉన్న పోలేరమ్మ ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి అమ్మవారి త్రిశూలం ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త టీ మధుసూదన్‌రెడ్డి, వీ ధనుంజయల ఆధ్వర్యంలో అమ్మవారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి అంబళ్ల పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి అమ్మవారి శూలాన్ని ప్రత్యేక వాహనంపై అమర్చి కాలనీలో ఊరేగించారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నాదస్వర కచేరి భక్తులను ఆకట్టుకుంది. అలాగే డీజేతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు వీ ఆనంద్, శివ, పీ గోపి, కే శ్రీనివాసులు, కే మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి



దొరవారిసత్రం: తల్లంపాడు గ్రామానికి సమీపంలోని డౌన్ లైన్ పట్టాలపై రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని 35 ఏళ్ల వయస్సు కలిగిన ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న సూళ్లూరుపేట జీఆర్పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చెన్నై నుంచి నెల్లూరు వైపు వెళ్లే రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెంది ఉండవచ్చని అంచనా వేశారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. మృతుడు ఎరుపు రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు తెలిపారు. జీఆర్పీ ఎస్ఐ మాలకొండయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### జూలైలోనే ఆడికృత్తిక జరుపుకోవాలి

నాయుడుపేటటౌన్: మన తెలుగు చంద్రామానం పంచాంగం లెక్కల ప్రకారం జూలై 13వ తేదీనే సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆడి కృత్తిక వేడుకలను నిర్వహించుకోవాలని సుబ్రహ్మణ్యేశ్వర పీఠం సభ్యులు చదలవాడ మోహన్‌కృష్ణ శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడులో తమిళ పంచాంగం ప్రకారం ఆగస్టులో ఆడికృతిక వేడుకలు జరుపుకుంటారని, అది తెలుగు వారికి సంబంధం లేదన్నారు. అది మనకు శాస్త్ర విరుద్ధమన్నారు. కొన్ని ఆలయాల నిర్వాహకులు, పలు కమిటీల సభ్యులు తెలుగు పంచాగం ప్రకారం కాకుండా ఆగస్టులో ఆడికృత్తిక వేడుకులు జరిపేతే శాస్త్ర విరుద్ధం కావడమే కాకుండా చాలా దోషమన్నారు.

### నడిరోడ్డుపై ఆగిన లారీ.. స్తంభించిన ట్రాఫిక్



వరగలి వద్ద రోడ్డుకు అడ్డంగా ఆగిన లారీ

చిల్లకూరు: జాతీయ రహదారిలోని వరగలి క్రాస్ రోడ్డుపై ఓ లోడ్డు లారీ ఆగి పోయింది. దీంతో సుమారు అర గంటకుపైగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్థానికుల కథనం మేరకు.. వరగలి క్రాస్ రోడ్డులో నాయుడుపేట నుంచి లోడ్డుతో నెల్లూరు వెళుతున్న ఓ లారీ రోడ్డుకు అడ్డంగా అకస్మాత్తుగా ఆగి పోయింది. దీంతో నెల్లూరు వైపు వెళ్లే వాహనాలు ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో లోడ్డు లారీని స్థానికంగా ఉన్న అడ్డు తొలగించేందుకు ప్రయత్నించినప్పటికీ వీలు కాలేదు. దీంతో సమీపంలో ఉన్న జేసీబీని వినయోగించి, అడ్డు తొలగించారు. అటు తరువాత వాహనాలు వెళ్లడంతో వాహన చోదకులు ఊపిరీ పీల్చుకున్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యం

పెళ్లకూరు: రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మంగళవారం అక్కగారిపేటలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, వెంకటేశ్వర్లు దంపతుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనం స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు ప్రజా సంకల్పయాత్రలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అవరోధాలు ఎదురైనా రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పేదరికాన్ని నిర్మూలించడం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు, పవన్‌లను రాష్ట్ర ప్రజలు పట్టించుకోవడం లేదని, వాళ్లు చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, నాయకులు చైతన్యకృష్ణారెడ్డి, రఘునాయుడు, రమణారెడ్డి, వినోద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, జితేంద్ర, మాతయ్య, చంద్రయ్యనాయుడు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

### ఆరు వాహనాల సీజ్

దొరవారిసత్రం:జాతీయ రహదారిపై మంగళవారం సూళ్లూరుపేట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ నిర్వహించిన తనిఖీల్లో రికార్డులు లేకుండా తిరుతున్న ఐదు ట్రాక్టర్లు, ఓ లారీని సీజ్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ వాహనాలకు జరిమానా కూడా విధించినట్లు తెలిపారు.

### అభివృద్ధి పథంలో కొత్తచెరువు



గ్రామంలోకి వెళ్లేందుకు నిర్మించిన తారురోడ్డు



ఎస్టీ కాలనీలో వేసిన సిమెంట్‌రోడ్డు

ఓజిలి: మండలంలోని కొత్తచెరువు గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోంది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో కొత్తచెరువు అభివృద్ధికి రూ.2.10 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో గ్రామంలో రోడ్లు, తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ తదితర వసతులు కల్పించారు. రూ.75 లక్షలతో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిమెంట్‌రోడ్లు ఏర్పాటు చేశారు. అలాగే రూ.25 లక్షలతో కాలనీల్లో డ్రైనేజీ కాలువలు నిర్మించారు. జలజీవన్ మిషన పథకంలో రూ.4 లక్షలతో ఇంటింటికీ తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. అలాగే గ్రామానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డును రూ.కోటితో తారురోడ్డుగా అభివృద్ధి చేశారు.

# మన్యం వీరుడు అల్లూరికి నివాళి



పెళ్లకూరు: నివాళులర్పిస్తున్న అధికారులు, నేతలు



దక్కిలిలో..

పెళ్లకూరు: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మంగళవారం కానూరులో ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ రామయ్య, ఎంపీడీఓ సురేష్‌బాబు, నాయకులు రఘునాయుడు, మోహన్‌రెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**వెంకన్నపాళెంలో..**

కోట: మండలంలోని వెంకన్నపాళెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం మహ్మద్‌రిజ్వీ, ఉపాధ్యాయులు రవిచంద్ర, శ్రీనివాసులు, వీరయ్య పాల్గొన్నారు.

**దక్కిలిలో..**

దక్కిలి: అల్లూరి సీతారామరాజు జయింతిని మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. మండల కార్యాలయ సూపరింటెండెంట్ అనురాధ, సీనియర్ సహాయకులు సిరాజుద్దీన్ ఖాద్రి, జూనియర్ అసిస్టెంట్ శరణ్ పాల్గొన్నారు.

# వైభవంగా బాబా నగరోత్సవం



పురవీధుల్లో ఊరేగుతున్న బాబా



విశేషాలంకరణలో బాబా



దేవతమూర్తుల వేషాధారణాల్లో కళాకారులు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని అగ్రహారపేటలో ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో జరుగుతున్న గురుపూర్ణిమ వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి సాయినాథుని నగరోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం బాబాకు పాలాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం బాబా ధూపహారతి ఇచ్చారు. రాత్రి బాబా ఉత్సవమూర్తికి విశేషాలంకరణ చేసి ప్రత్యేక వాహనంలో కొలువుదీర్చి పురవీధుల్లో నగరోత్సవం నిర్వహించారు. నగరోత్సవంలో ఏర్పాటు చేసిన బాబా సంకీర్తన, దేవతమూర్తుల ప్రదర్శనలు, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.